# ౧ కలిపురుషుడు

రెడ్‌బ్లేజర్ అప్‌టుడేట్ షార్టుటర్నింగ్‌కోట్ — కోటు టర్నింగు మీదకు లోపలనుండి వెలువడి పైబడే తెల్లటి లోచొక్కా కాలర్ — దిగు చాయను డ్రాయర్సును సూచించేటంతటి పలాచటి తెల్లగుండారు కట్టు — కాళ్ళవేళ్ళను దగ్గలగా నొక్కి పైపై పల్లిబిల్లిగా తాటాకు వెడల్పు తోలు ముక్కల అల్లిక గల పటకాయసులు కాలిజోళ్ళు — నెత్తిమీద కత్తిరింపు జుట్టు తొంగిచూచే లాగు నెట్టిపెట్టుకున్న సల్లఫర్ టోపీ—కుడిచేత స్ట్రోల్జరు బెత్తంలాంటి మాజిక్‌వాండు — ఇదీ కలిపురుష డానాడు వేసిన వేషం. నాడంటే రోజంతా కాదు — సాయంకాలం అయిదు గంట లా ప్రాంత మందు.

వేషంవేసి తరలేముందు, భారతీయుడు కాబట్టి, ఎంత చెడ్డా, కలి పురుషుడు శకునంకోసం ఎదురుచూస్తూ నిలబడిపోయేడు, ఒకదారి మొగను ముందుకు అడుగువేయకుండా.

శకునంకోసం, మునుపు పూర్వకాలంలో, ఏరి కోరి 'ఎదురురా! మా అమ్మా! మా తల్లీ!' అని యొక సువాసిన్ని రప్పించుకునేవాళ్ళు పెద్దలు. ఇప్పుడు సువాసినులు తమకు తామే నిమిష నిమిషానికి ఎదురు పడుతూ వుంటారు. ఎంచేతా అంటే, ఏకాహాలు, సప్తాహాలు, హరికథలు, సన్యాసి యుపదేశాలు, భాషాప్రచార సభలు, భావప్రకాశ సమావేశాలు, ఉత్తుత్తి పార్లమెంటరీ డిబేటులు, సత్తువియ్యని టీ పార్టీలు, అన్నీ అస్త

మాసం జరుగుతూ మగవానికి ఆడదీ, ఆడదానికి మగవాడూ కనబడుతూ "బలే శకునం! బయల్దేరా" చ్చన్నట్టనిపిస్తూ వుంటుంది.

అందులోకీ ఈ శకునా లరసే తీరుల్లో టెలిస్కోపు చూపుల్నించి భూతద్దపు చూపుల్దాకా అనేక మోస్తర్లున్నాయి. స్త్రీ చూపెంతసేపూ దూరాన్నుంచే గమనిస్తుంది ఆ వచ్చే శకునం ఏమా అని; దగ్గఱకు తీరా వచ్చేసరికి తెప్ప వాల్చేస్తుంది, లైటుకు షేడ్ వేసినట్టు. మగాడు దూరాన్నుంచి చూస్తూ ఏదీ గమనించనట్టు పోతూవుంటాడు, లోపలగ్రహించే—దగ్గఱకు రానిచ్చి భూతద్దపు చూపులాంటి పెద్దచూపు విసిరేస్తాడు, ఆ స్త్రీ యొక్క బుగ్గమీదకో, మెడమీదకో, గడ్డంమీదకో, నుదుటిమీదకో, ఈగను వదలినట్టు.

ఏమర్రా అంటే శుభశకునం అవునా కాదా అని గమనిస్తున్నాం అని అనేస్తారు.

కాని కలిపురుషుడు అప్పుడే వేషంవేసుకు భూలోకంలోకి దిగడంచేత ఇంకా భూమిమీది రహస్యం పూర్తిగా ఎఱక్కో — కలిపురుషుణ్ణిగురించి ఆలా అనుకోవడం ఎందుకు? అన్నీ తెలిసుండే వాడుకూడా బొందలో పడ్డాడని అన్నా తప్పులేదు — గ్రహించుకోలేకపోయేడు, భూలోకంలో ప్రతీ శుభశకునం వెనకాతలా ఒక అపశకునంకూడా వుంటుంది అని.

తొలుత కనిపించింది మంచి శకునమే. 'కుచ్‌కుచ్' హిందీనేర్చిన ఆంధ్రబాలిక. ఆరుద్రకిశోరంలాగ కనుపించే కుంకుంబొట్టు నుదుటను పెట్టుకున్న పెళ్లైన ఎల్లాంటి పిల్లంటే అల్లాంటి పిల్ల!

"వన్, టు, త్రీ," అని మూడు అంగలు కొల్చివేసి తత్క్షణం బెత్తం తిప్పుకుంటూ 'శుభస్య శీఘ్రమ్' అని అనుకుంటూ ముందుకు సాగేడు కలిపురుషుడు. ఆపిల్ల జబ్బా తన జబ్బా అప్‌మెయిలూ డౌన్ మెయిలూ ఒకదాన్నొకటి క్రాస్ అవుతూ పార్లెల్‌రెయిల్సుమీద వియోగ బాధ అనుభవించినట్టు అనుభవించేశాయి. కాని సెక్సుమోమెంటు : వాట్ ఎ ట్రాజెడీ :

ఆపిల్ల వెనకాతలే 'కాశీపతే : వారణాశీపతే !' అని వణుక్కుంటూ "శివమతానికి దారితియ్యేవ్ !" అని అఱచే ఓ ముసీలి శతవృద్ధురాలు : ఇక్ష్వాకుల్నాటి ముంగిరూపుడి :

"నీవు వెనకాలున్నావ్ ? రౌండుహెడ్ !" అని ఒక్క జబురు జబిరాడు ఆవిడ వంగిననడుమ్మీద కలిపురుషుడు తన మాజిక్ వాండుతో – తన గారడికర్ర ఆమె కెలాంటి రూపిస్తుందో వాడికే తెలియదు.

నిర్ఘాంతపోయి చూచేడు.

ఆముసిలమ్మ తత్క్షణం పదారేళ్ళ బాలాకొమార్తె అయిపోయింది. అక్కడేవుంది వర్ణించడంలో చిక్కు. ఏమా అంటే చూడండీ : తొంభై యేళ్ళ తొక్క వెనక్కి వెనక్కి మళ్లీ అన్నిప్పేజస్సూ చూచుకుంటూ పదారేళ్ళపిల్లైందా ? – పూతరేకు లొక్కొక్కటే తీసినట్టు – లేకపోతే అటుమాడిన బొబ్బట్టిటు పెనమ్మీదతిప్పినట్లొక్కమాటు టపీమని తొంభై యేళ్ళనుండి పదారేళ్ళలోకి మారిందా ? అది వర్ణించడం ఎంతో ఆకలింపు వుంటేనేకాని సాధ్యంకానిపని.

నిర్ఘాంతపోయి చూచేడు కలిపురుషుడు.

ముందుచూపున "అయ్యమ్మా! రావే!" అని మొదటిపడుచు వెనక్కుచూస్తూ "ఓసి ఇదేమిటేవ్! అయ్యమ్మా! ఇలాంటి రైకెక్కణ్నుంచి వచ్చిందే? ఈచీరెలా వచ్చిందే! పళ్లుకూడా మొల్చాయేవ్! అయ్యమ్మా! నీకు మళ్ళీ ముప్పైరెండుపళ్ళూ ఎల్లా మొల్చాయే! ఈ జంపర్‌లో బాడిస్‌కూడాను! జంపర్ దిగదీసుకో! కొంచెం! బాగుందిప్పుడు! అయ్యమ్మా! అయ్యమ్మా!" అంది ఆశ్చర్యపోతూ.

"రూపానికేమిటగాని మొగానికి బొట్టొచ్చిందా!" అంది కొత్తపడుచు. "అదే చూస్తున్నా, అదిరాలేదే, ఎంచేతోగాని! తక్కినవన్నీ ఎంచక్కావున్నాయి!" అంది మనుమరాలు. "అది లేనప్పుడు ముసలిరూపం వుంటేనే బాగుంటుంది నాతండ్రీ! కాశీపతే! వారణాశీపతే!" అని ధ్యానించింది ముసిలమ్మ.

అప్పటికి వాళ్ళిద్దరూ మఠంలోకి చొర్చుకుపోతున్నారు. ముసిలమ్మ కక్కడ వెంటనే శంకరుడు ప్రత్యక్షమై "నీకుకలిగిన విపరీతము మాయచే కలిగింది. పోతుందిలే" అని నొష్టను బూడిదపండు అరగదీసి రాశాడు. ముసిలమ్మ యెప్పటిముసిలమ్మ అయి చుట్టూ చూచింది.

అయ్యమ్మకు మనుమరాలు కనిపించలేదు. "ఎక్కడికి సచ్చిపొయ్యేవ్?" అని పెద్దకేకేసింది. "ఎక్కడకూ చావలేదు నీ ముఖాన్నింత కుంకంతెచ్చి అద్దుదామని ఆలా ఆంజనేయస్వామి గుడిలోకెళ్ళాను" అంది మనుమరాలు. "నా ముఖానిక్కుంకంవద్దు గింకంవద్దు. పోదాంపద ఇంటికి. ఈ అవమానంచాలు. కాశీపతే! వారణాశీపతే!" అని అంటూ అనుకుంటూ ముందుకు పోతూవుంది ముసిలమ్మ. ఆ తరువాత మనుమరాలు నడుస్తూవుంది.

కలిపురుష డెదురుగుండా పెద్ద దుడ్డుకర్రేసుకువస్తూ "ఓసీ పూర్వానువాసినీ! బోసిహాసినీ! కురిడీహారిడ్! ఔర్! జమ్మామసీద్! మూర్ఖీ! వృద్ధీ! బుద్ధిమాలి రేపు మళ్ళీ ఆపిల్లతో వెనకాలే కాశీపతే వారణాశీపతే అంటూ ఎదురొచ్చావా అంటే చూడు! నీబుఱ్ఱ పగిలిపోతుంది" అన్నాడు. "లేదు! నాయనా! దానొక్కర్తనే పంపుతాను. నేనుండి రక్షిస్తానా?" అంటూ చల్లగా జారింది ముసిలమ్మ.

మర్నాట్నుంచి కలిపురుషుడు "అసలైన కర్త్రిలేని ఘంచిశకునం" అని అనుకునేవాడు ఆపిల్ల నొక్కర్తిని చూస్తూ; ఆపిల్ల రెడ్‌బ్లేజర్ కోటుకంటె గ్రేటర్‌బ్లేజ్ నన్నెట్టు అంటూ సంధ్యారాగం కేసి చూసేది.

---

| | | |
|---|---|---|
| రచన | స్ఫురణ | తొలిప్రకటనము |
| 22-12-1934 | రాజమండ్రి | "వినోదిని"లో |